క్లుప్తంగా

పనులు వేగవంతం చేయాలి



చెన్నారావుపేట : పాఠశాలల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మండల నోడల్ అధికారి ఉండ్రాతి సృజన్‌తేజ అన్నారు. శుక్రవారం మండలంలోని అమృతండా, ఖాదర్‌పేట, చెన్నారావుపేట గ్రామాల్లో జరుగుతున్న మన ఊరు–మన బడి అభివృద్ధి పనులను, పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లయ్య, కిరణ్‌కుమార్, ఇంద్రాసేనా రెడ్డి, నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, సూరయ్య, వెంకన్న పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా తెలంగాణ



నల్లబెల్లి : అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని రాంపూర్‌లో పది గ్రామ పంచాయతీల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకవెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని గ్రామాల వారిగా సమస్యలపై కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులతో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, బీఆర్‌ఎస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, కోటిలింగాచారి, బానోత్ సారంగపాణి, మురళీధర్, శ్రీనివాస్ గౌడ్, పాలెపు రాజేశ్వర్‌రావు, తేజావత్ సమ్మయ్య నాయక్, పద్మ, శివాజీ పాల్గొన్నారు.

ఆర్థికసాయం



రాయపర్తి : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొజ్జన కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి, రూ.10వేలు నగదు అందజేశారు.

కోడిగుడ్ల సరఫరా



సాక్షి ఎఫెక్ట్..

నల్లబెల్లి : అంగన్‌వాడీ కేంద్రాలకు శుక్రవారం కోడిగుడ్లు సరఫరా చేశారు. ఈ నెల 23న సాక్షిలో ఆహారం అంతంతే..! శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రెండు నెలలుగా కోడిగుడ్లు ఎందుకు సరఫరా చేయలేదని ఏజెన్సీ నిర్వాహకులను మందలించారు. నిబంధనల మేరకు సరఫరా చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ లబ్ధిదారులకు సక్రమంగా కోడిగుడ్లు సరఫరా అయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తామని వెల్లడించారు.

నేరాల అదుపులో విద్యార్థుల పాత్ర కీలకం

వరంగల్ షీ టీం సీఐ సంజీవరావు

నర్సంపేట రూరల్ : మహిళలపై జరిగే నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటికాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీం సీఐ సంజీవరావు అన్నారు. నర్సంపేట మండలంలోని ముగ్ధుంపురం గ్రామ శివారులోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై షీ టీం అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. అనంతరం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని,సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. షీ టీం మొబైల్స్ నంబర్స్, సీపీ వాట్సప్ నెంబర్ 87126 85257, సీఐ 87126 85142, ఎస్సై నంబర్ 87126 85270లలో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈనెంబర్‌లలో సంప్రదిస్తే వారి పేర్ల గోప్యంగా ఉంచడమేకాకుండా నేరస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి చట్టరీత్య చర్యలు సైతం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానకి, షీ టీం ఎస్సై స్వాతి, విద్యాసాగర్, వేణుగోపాల్‌రెడ్డి, రాంరెడ్డి, కానిస్టేబుల్ వంశీకృష్ణ, పూర్ణ కాలేజీ మేనేజర్ మెంట్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు



చెన్నారావుపేటలో..



వర్ధన్నపేట: అవార్డులు పొందిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే అరూరి రమేష్



నెక్కొండ: సర్పంచ్, కార్యదర్శిని సన్మానిస్తున్న ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ తదితరులు



దుగ్గొండి: అవార్డులు పొందిన సర్పంచ్‌లు



నల్లబెల్లి: సర్పంచ్ సురేష్‌కు అవార్డు అందిస్తున్న ఎమ్మెల్యే పెద్ది, అధికారులు



సంగెం: అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తదితరులు

● ఎమ్మెల్యే అరూరి రమేష్

వర్ధన్నపేట : తెలంగాణలోని పల్లెలన్ని ప్రగతి పథంలో నడుస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని వర్ధన్నపేట, పర్వతగిరి, హసన్‌పర్తి, ఐనవోలు మండలాల గ్రామ పంచాయతీలకు మండలంలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల ఓ గార్డెన్స్‌లో జాతీయ గ్రామ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవంలో రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో మూడు జాతీయ, 108 రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీలు అన్నమనేని అప్పారావు, మార్నేని మధుమతి, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం అభినందనీయం: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం అభినందనీయమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో మండల స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ అవార్డుకు 29గ్రామ పంచాయతీలు పోటీపడగా మండల స్థాయిలో రాంపూర్, నందిగామ, నారక్కపేట గ్రామాలు ఎంపికైనట్లు అధికారులు ప్రకటించారు. కాగా ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు అవార్డులను ఎంపీపీ ఊడుగుల సునితతో కలిసి ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ కూచన ప్రకాశ్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలకు జాతీయ అవార్డుల పంపిణీ

చెన్నారావుపేట : పంచాయతీలకు జాతీయ అవార్డులను ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బాదావత్ విజేందర్, జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, ఎంపీడీఓ భారతి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, కార్యదర్శులకు ప్రశంస పత్రాలు, మెమొంటోలు అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ గఫార్, ఎంపీఓ శ్రీధర్‌రాజు, ఏపీఓ అరుణ, సర్పంచ్‌లు అనుముల కుమారస్వామి, తప్పెట రమేష్, బోడ ఆనంద్, ఉప్పరిలక్ష్మి, బాదావత్ రజిత, బానోత్ శారద, కార్యదర్శులు వీరన్న, అశోక్, వికాస్, రంజిత్, రాజ్‌కుమార్, శ్వేతలు ఉన్నారు.

సర్పంచ్‌లకు అవార్డుల ప్రదానం

దుగ్గొండి : మండలంలోని 27 గ్రామ పంచాయతీలు జాతీయ పంచాయతీ అవార్డులకు ఎంపికయ్యాయి. ఈమేరకు ఆయా గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలతో సన్మానంతో పాటు సర్టిఫికెట్‌లు, మెమొంటోలను ఎంపీపీ కాట్ల కోమల అందించారు. అనంతరం ఆమె మాట్లాడారు. గ్రామ పంచాయతీలను అన్నీ రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చిన సర్పంచ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన ఏడు గ్రామాలు సైతం వచ్చే ఏడాది అవార్డుల జాబితాలో ఉండేటట్లు పనిచేయాలని సూచించారు. వెంకటాపురం, నాచినపల్లి గ్రామాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయన్నారు. సర్పంచ్‌లు ఇంగోళి రాజేశ్వర్‌రావు, పెండ్యాల మమతారాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఎంపీఓ శ్రీధర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల స్థాయి జాతీయ అవార్డు ప్రదానం

నెక్కొండ : సర్పంచ్‌లు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాలు అందుకోవడం హర్షనీయమని ఎంపీపీ జాటోత్ రమేష్‌నాయక్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వెంకటాపురం, బొల్లికొండ, దీక్షకుంట గ్రామాలు ఎంపికయ్యాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం వెంకటాపురం సర్పంచ్ జి.కుమార్, కార్యదర్శి సరస్వతి, బొల్లికొండ సర్పంచ్ బానోత్ శ్రీధర్‌నాయక్, కార్యదర్శి పెట్టయ్య, దీక్షకుంట సర్పంచ్ ఆలకుంట సురేందర్, కార్యదర్శి భాను ప్రకాశ్‌లను ఎంపీపీ అవార్డులు, జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, సూపరింటెండెంట్ జానకీదేవి, ఏపీఓ జాకబ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని పలు గ్రామపంచాయతీలకు ఉత్తమ అవార్డుల పంట పండింది. పరకాల నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం శాలువా, షీల్డ్‌లు, ప్రశంస పత్రాలు అందజేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ కొమురయ్య, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

రాయపర్తి : ప్రభుత్వం అందించే నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఆయా గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో ఉత్తమ గ్రామాలుగా ఎంపికైన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు.

'బీఆర్‌ఎస్‌పై వ్యతిరేకత పెరిగింది'



సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నర్సంపేట : బీఆర్‌ఎస్‌పై ప్రజలలో వ్యతిరేకత పెరిగిందని, మభ్య పెట్టడం, మోసగించడంలో కేసీఆర్ దిట్ట అని బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలు, వడగళ్ల వానతో నష్టపోయిన పంటలను సందర్శించి రైతులను పరామర్శించి వారికి భరోసా కల్పించి ఆదుకోవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం అడవిరంగాపురం గ్రామానికి రావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కానీ ముఖ్యమంత్రి పరిశీలించిన తీరు చూస్తుంటే ఆయన ఇతర దేశాలకు పోయి పరిశీలించినట్లుగా ఉందని అన్నారు. రైతులకు పంట నష్టం శాస్త్రీయ పద్ధతిలో లెక్కించి వందకు వంద శాతం పరిహారం చెల్లించాలని, తక్షణమే సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, ఫసల్ బీమా యోజన పథకాన్ని వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంటు కో కన్వీనర్ జాటోత్ సంతోష్ నాయక్, నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, రేసు శ్రీనివాస్, బాల్నె జగన్, చిలువేరు రజనిభారతి, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ సాధనకు ఉద్యమించాలి'

నెక్కొండ: వర్గీకరణ సాధనకు ఎస్సీలు ఉద్యమించాలని, దీనిపై స్పష్టత ఇవ్వని కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా(టీఎంహెచ్‌డీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదునూరి యాకయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శుక్రవారం మాదిగ హక్కుల దండోరా డిమాండ్లపై రూపొందించిన కరపత్రం ఆవిష్కరించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం ఏడేళ్లు గడిచినా ఆ ఊసెత్తడం లేదన్నారు. మాదిగల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు.

చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం



ఖానాపురం: విద్యార్థులకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ రమ



దుగ్గొండి: మల్లంపల్లి కస్తూర్బా విద్యాలయంలో..

నర్సంపేట రూరల్ : గర్భిణులు, బాలింతలు, కిశోర బాలలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ కల్యాణి అన్నారు. నర్సంపేట పట్టణంలోని సర్వాపురంలోని అంగన్‌వాడీ సెంటర్–2లో చిరుధాన్యాల దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకోని శుక్రవారం చిరుధాన్యాల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం పౌష్టికాహారంపై అవగాహన కల్పించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్, ఆశయా, గర్భిణులు, ఏఎల్‌ఎంసీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : చిరుధాన్యాలతో మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ శాఖమూరి చిరంజీవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చేతుల శుభ్రతపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్యదర్శి సుప్రజ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

వర్ధన్నపేట : విద్యార్థులు పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లలిత అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం వాటి విలువలను వివరించారు. పోషకాలతో రక్తహీనత లేకుండా పోతుందన్నారు. రక్త హీనత వల్ల బరువు తగ్గడంతో పాటు అనారోగ్యం పాలవుతారన్నారు. హెచ్‌ఎం నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి బాలికలు.. రేపటి తల్లులు

దుగ్గొండి : నేటి కిశోర బాలికలే.. రేపటి తల్లులని వారు మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉండాలని నర్సంపేట ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక అన్నారు. మండలంలోని మలంపల్లి కస్తూరిబా గాంధీ విద్యాలయంలో పోషణ పక్షోత్సవాలలో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యతపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జయరాణి, శ్రీదేవి, ఎస్‌ఓ మంజుల, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, సరోజన, జమున, కృష్ణవేణి, శ్రీదేవి, చంద్రకళ, అరుణ, భాగ్య, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

నల్లబెల్లి : పోషకాహారంపై ప్రతీ ఒక్కరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని హెచ్‌ఎం వీరస్వామి అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని రాంపూర్, మేడపల్లి, హైస్కూల్‌లో పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టం సర్వే

నెక్కొండ : మండలంలోని నెక్కొండ తండా, నెక్కొండ గ్రామాల్లో వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటలను శుక్రవారం వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు. ఏఈఓ వసంత, ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ఈఓ సదానందం, ఏఆర్‌పిలు దుండి నిరంజన్, వీరన్న, రైతులు చల్లా చెన్నకేశవురెడ్డి, రావుల నర్సింహరెడ్డి, చల్లా కిషన్ రెడ్డి, సాంబయ్య, బైరు రాజాలు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : పంట నష్టపోయిన క్షేత్రాలను ఏఓ రాంనర్సయ్య బృందంతో కలిసి సందర్శించి పరిశీలించారు. మండలంలోని ఇల్లంద, కడారిగూడెం, బండౌతపురం గ్రామాల్లో పంటలను పరిశీలించి అంచనాలు తయారు చేస్తున్నారు.

దుగ్గొండి : మండలంలోని అడవిరంగాపురం, నాచినపల్లి, లక్ష్మీపురం, మహ్మదాపురం గ్రామాలలో దెబ్బతిన్న మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించి, నష్టం వివరాల సర్వే ప్రారంభించారు.

పంట నష్ట సర్వే బృందాల ఏర్పాటు

సంగెం : వడగళ్ల వానకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేయడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు బృందాలను ఏర్పాటు చేసినట్లు ఏఓ యాకయ్య తెలిపారు. ప్రకటించిన తేదీల్లో ఆయా గ్రామాల్లో టీంను కలిసి నష్టపోయిన క్షేత్రాలను చూపించి పంట నష్టం వివరాలను నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు.

'ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ'

నర్సంపేట : ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తు రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వాన్ని పౌర సమాజం, మేధావులు, ప్రజాస్వామిక వాదులు నిలదీయాలని శుక్రవారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు.

వర్ధన్నపేట : ప్రజాస్వామ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అపహాస్యం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ విమర్శించారు. సూరత్ కోర్టులో రాహుల్‌గాంధీపై ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా శుక్రవారం వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, ఎండీ అప్సర్, సమ్మయ్య, శ్రీనివాసరెడ్డి, కుమారస్వామి, సదానందం, బుచ్చిమల్లు, పాపారావు, బాలకృష్ణ, నానునాయక్, శ్రీనివాస్‌గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌పై అనర్హత వేటు ప్రజాస్వామ్య విరుద్ధం

చెన్నారావుపేట : రాహుల్ గాంధీ ఎంపీ పదవిపై అనర్హత వేటు వేయటం ప్రజాస్వామ్య విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్ నాయక్ అన్నారు.

సంక్షిప్త సమాచారం

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తోట మహేందర్ తెలిపారు. మండలంలోని గురిజాలలో శుక్రవారం పోలీస్ కళాబృందం సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత మద్యం, జూదం ఆటలకు బానిసలు కావొద్దన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై లక్ష్మణమూర్తి, సర్పంచ్ గొడిశాల మమత, ఎంపీటీసీ రమేష్, హెడ్ కానిస్టేబుల్ జన్ను స్వామి, జంపయ్య, గణేష్, కళాకారులు ఉన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

నల్లబెల్లి : మండల తహసీల్దార్ మంజూలను బిల్ నాయక్ తండాకు చెందిన కొందరు వ్యక్తులు వ్యక్తిగత దూషణలు చేయడాన్ని నిరసిస్తూ తహసీల్దార్ ఉద్యోగులు శుక్రవారం నల్లబ్యాడ్జీలు ధరించి కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు బండారి సాంబయ్య మాట్లాడుతూ.. తహసీల్దార్‌పై వ్యక్తి గత దూషణలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

మంత్రిని కలిసిన స్థానికులు

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లి, మైలారం గ్రామాలకు చెందిన స్థానికులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. రెండు గ్రామాల్లోని సమస్యల పరిష్కారంతోపాటు మైలారంలో వడ్డెర కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు.

అంగడి వేలం ఖరారు

వరంగల్(పర్వతగిరి) : వారంతపు సంత (అంగడి) వేలం పాటను పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీల్డ్ కవర్ వేలంలో పర్వతగిరికి చెందిన ఆదొండ భిక్షపతి రూ.7లక్షల 3116కు దక్కించుకున్నట్లు ఎంపీఓ తెలిపారు.

ప్రాంగణ నియామకాలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఫార్మసీ కళాశాలలో తెలంగాణ అకాడమిక్ ఆఫ్ స్కిల్ అండ్ నాలెజ్డ్ (టీఏఎస్‌కే) ఆధ్వర్యంలో కాంగ్‌మిజంట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాంగణ నియామకాలు చేపట్టారు. వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు విచ్చేసి జాబ్, ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అభినందించారు.

పరీక్ష సామగ్రి అందజేత

వరంగల్(పర్వతగిరి) : మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో పదోతరగతి విద్యార్థులకు ఏఎస్‌డబ్ల్యూఓ వెంకట్‌రెడ్డి శుక్రవారం పరీక్షా సామగ్రిని అందజేశారు.

రైతులకు అండగా ప్రభుత్వం

చెన్నారావుపేట : అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కందకట్ల సరిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అక్షయ రైతు ఉత్పత్తిదారుల సమావేశం చిర్ర సృజన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అధైర్య పడొద్దన్నారు. కార్యక్రమంలో ఏసీఎంలు ఈశ్వరయ్య, శ్రీనివాస్,

అభినందనీయం

వర్ధన్నపేట : ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అత్యుత్తమ సేవలు అందించడం అభినందనీయమని వర్ధన్నపేట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి అన్నారు. వర్ధన్నపేట డిప్యూటీ తహసీల్దార్ పవన్ కుమార్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయానికి బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణమన్నారు.

చర్య తీసుకోవాలి

వరంగల్ (పర్వతగిరి) : వికారాబాద్ జిల్లా కేరెల్లి గ్రామంలో దళితులను గుడిలోకి రాకుండా అవమాన పర్చిన సర్పంచ్‌ను వెంటనే బర్తరఫ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుని, అతనిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని అన్నారం గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గడ్డం ఏకాంబ్రం, పసునూరి మహేందర్, ఆబర్ల రాజు, కొండేటి వెంకటేష్, ఒగ్గు శివ, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

వర్ధన్నపేట : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వర్ధన్నపేట ఎంపీపీ అన్నమనేని అప్పారావు అన్నారు. శుక్రవారం మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, సర్పంచ్ అర్జుల మంగ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలి'

నర్సంపేట: ప్రత్యేక పద్దు ఏర్పాటు చేసి అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు ప్రతీ నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి డిమాండ్ చేశారు. ఈ మేరకు మహిళాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌ను మహబూబాబాద్ జిల్లా కొత్తగూడలో శుక్రవారం కలిసి శాలువాతో సత్కరించి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మూడు నెలల ఎరియర్స్‌తోపాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని వినతిలో పేర్కొనట్లు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల కోసం కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గొర్రె రాధ, బత్తిని శిరీష, కొత్తగూడ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాజ్యలక్ష్మి, సోమలక్ష్మి, శోభ, పద్మ, లక్ష్మి, లలిత, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని ఏనుగల్ గ్రామంలో సత్తెమ్మతల్లి జాతర ఉత్సవాలు రెండో రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం అమ్మవారికి మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలలో భాగంగా గ్రామం చుట్టుపక్కల గిరిజనతండాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సత్తెమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

క్షయ రహిత సమాజానికి పాటుపడాలి



ఖానాపురం: ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు, సిబ్బంది



నెక్కొండ: అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, సిబ్బంది

నెక్కొండ : క్షయ రహిత సమాజం కోసం పాటుపడాలని నెక్కొండ పీహెచ్‌సీ వైద్యాధికారి రోహేలా తన్వీర్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్షయ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారికి రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, సాయంత్రం కాగానే చలివేస్తుడడం , అంతే కాకుండా చెమటలు పట్టడం, ఆకలి తగ్గిపోవడం, తొందరగా అలసిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయని ఆమె పేర్కొన్నారు. టీబీ ఉన్న వారికి ప్రభుత్వం ఔషధాలు అందుబాటులోకి తెచ్చిందని, వ్యాధి తీవ్రతను బట్టి చికిత్స అందిస్తామన్నారు. టీబీ లక్షణాలు ఉన్నవారికి నెలనెలా రూ. 500తోపాటు పౌష్టికాహారం ప్రభుత్వం అందజేస్తున్నారు. తగిన ఆరోగ్య సూత్రాలు పాటిస్తే టీబీ దరిచేరదని ఆమె చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ జె. అరుణ, హెచ్‌వీ వరమ్మ, హెల్త్ అసిస్టెంట్‌లు సుజాత, సంజీవ్‌కుమార్, సరిత, ఆశ కార్యకర్తలు, సర్వోదయ యూత్ ఆర్గనైజర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి

ఖానాపురం : క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ వల్లెపు సోమయ్య అన్నారు. ఈ మేరకు మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామంలో ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకోని శుక్రవారం ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయనిర్మూలన కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తుందన్నారు. క్షయ లక్షణాలు కనిపించిన వెంటనే పీహెచ్‌సీలను సంప్రదించాలన్నారు. ఏఎన్‌ఎం సునీత, పంచాయతీ కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.